# మరెప్పుడాన

చుట్టపు చూపుగా వచ్చిన చుట్టాలు చూరుపట్టుకు వేళ్లాడితే రేవరు మాత్రం పెట్టగలరు చెప్పండి. అందులో యీ రోజుల్లో! వూరులో వున్న రేషను కార్డన్నీ ముష్టెత్తినా వాళ్లని మేపడం బ్రహ్మతరం కాదు. ఇల్లా అంటే వస్తుంది నాకు మా ఆవిడకీ పోయుద్ధం. రెండు మూడు రోజులు యిద్దరి మధ్య మౌనం. తర్వాత షుకర్ మామూలే వుండనే వుందిగా.

రేపటి ఆదివారానికి వాళ్లవాళ్లొచ్చి నెల పూర్తవుతుంది అంటే నా లెక్క ప్రకారం. ఇక మా ఆవిడకీ లెక్కంటూ లేనే లేదు. "మా వాళ్లు రానేరారు వస్తే పట్టుమని పది రోజులైనా వుండరు. అంతలో సేరాద్ధాంతాలు సిద్ధాంతాలు వచ్చిపడతాయి" అంటుంది. అదేం వరసో దానికే తెలియాలి.

నా పోరు పడలేక మా ఆవిడ వాళ్ల వాళ్లతో చెప్పిందో యేమో, దశమి మంగళవారం ప్రయాణ ముహూర్తం నిర్ణయించారు. ఆ వార్త విని పరమానంద భరితుణ్ణయ్యాను. మరో విషయం—యిటువంటి ముహూర్తాలు యిదివరకెన్నో వెళ్లినాయి. ఈ ముహూర్తానికి వెళ్లక తప్పిందికాదు వాళ్లకి. ఎందుకంటే మా పెద్ద తోడల్లుడు 'వెంటనే బయల్దేరి రమ్మని' మద్రాసు నుంచి ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం యిచ్చాడు.

ఆ వేళ శుక్రవారం. బంధువులు ముమ్మల్ని కటాక్షించి అప్పటికి రెండు రోజులయింది. అది మూడవ రోజు మా ఆవిడ నాతో మాట్లాడటం మానేసి. సామాన్యంగా మా ఆవిడ యెంత పట్టుదల వహిస్తుందో అంత తేలికగా తేలిపోతుంది.

ఉదయం వరండాలో నాలు కుర్చీలో కూర్చున్నాను. యేదో ఆలోచిస్తూ. మా ఆవిడ కప్పుతో కాఫీ పట్టుకొస్తూ (నాతో రాజీపడాలని కాబోలు) నెమ్మదిగా "అది కాదండీ..." అని యేదో చెప్పబోవడం కొత్తలీలగా తెలుసు.

ఎందుకో నవ్వొచ్చింది. నవ్వాను.

దాంతో మా ఆవిడకి మరింత వొళ్లు మండిందేమో ఆ కాఫీ కప్పు కొత్త విసురుగా నా ప్రక్కనున్న బల్ల మీద పెట్టి రుసరుస మంటూ చెర చెర యింట్లోకి వెళ్లిపోయింది.

మనసు మారడానికి వొక్క క్షణం చాలు. 'నవ్వు నాలుగు విధాల చేటు' అన్న ఆర్యోక్తి అక్షరాలా నిజం.




ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము ఇచ్చుటలో సాటిలేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము ఇచ్చును రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, బైరా బజారురోడ్డు, మద్రాసు.
బెజవాడ—శ్రీనివాస మెడికల్ స్టోర్సు కోర్టు రోడ్డు. రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు. వెల్లూరు : ఆర్యన్ ఫార్మసీ

# రవణ

శ్రీ నేరెళ్ళ లక్ష్మణరావు

అసలు కారణం లేందే కార్యం లేనట్లుగా నా నవ్వు కూడా కారణం లేక పోలేదు.

నిజంగా ఆలోచన యెంత గొప్పది! నన్ను వొక్కసారిగా పదిహేను సంవత్సరాల వెనక్కి లాక్కుపోయింది. అవి నేను మిడిల్ స్కూల్లో చదువుకునే రోజులు. ఇంకా నాకు బాగా జ్ఞాపకం. నేను మా రవణ కలిసి మెలిసి తిరుగుతూ వుండే వాళ్ళం. వొకే కంచంలో భోజనం, వొకే మంచంలో నిద్ర. అన్యోన్య బాంధవ్యం అనిర్వచనీయంగా మా పసి హృదయాల్లో కరడుకట్టుకు పోయింది. రవణ లేందే నాకు క్షణం గడువదు, నేను లేకపోయినా రవణ కంతే.

ముమ్మాటికీ ఆ రోజు దుర్దినమనే చెప్పాలి. ప్రాణ మిత్రుల మధ్య ప్రణయ కలహం ఆ రోజు. కలలోనైన తలవని తలంపు. అసలు ఆ కలహానికి కారణం నాకీ రోజుకీ అర్థం కాలేదు.

పాపం యీనాడు రవణ యెక్కడున్నాడో? యేం చేస్తున్నాడో? నలుగురికీ పెట్టి తాను తినే భాగ్యం వుందో లేదో? ఈ రోజు వాడికి నేను గుర్తున్నానో లేనో? అసలు రవణ బతికున్నాడో లేడో? తలచుకుంటే గుండె చెరువవుతూంది! పదిహేను వేసంగులు వెర్రి వెర్రిగా దొర్లి పోయాయి.

తరువాత హైస్కూలు మిత్రులు, కాలేజీ మిత్రులూ అనేకులు వచ్చి వెళ్లి పోయారు. కాని...రవణకు రవణే సాటి. అతణ్ని మరిచిపోలేను.

మా యింటి యెదురుగుండా వో మిడిల్ స్కూలుండేది. నేను మా రవణ యింకా కొంత మంది కలిసి వో జట్టుగా బడికిపోతూ వస్తూ వుండే వాళ్ళం.

ఆ వేళ శుక్రవారం. ఆ రోజు బాగా గుర్తుండడానికి కారణం ఆ తరువాతి రెండు రోజులు బడికి శెలవు.

కొంత మంది ముఠాకి మా మైత్రి కంటక మైంది. మా రవణని నాకు తెలియకుండా చేరదీసి నా మీద యేవో లేనిపోని పోటీలు చెప్పేవారు. ఈ తతంగం ఛాలా కాలం సాగింది. రోజు రోజుకీ రవణకీ నాకు సంబంధ బాంధవ్యాలు దూరమవుతూ వచ్చేయి. ఎన్నోసార్లు రవణని ఖంగించి అడిగినా సమాధానం చెప్పేవాడు కాదు. చివరికి విసిపేసి నేనే అడగడం మానేసేను.

ముందు వెనకలు ఆలోచించ లేనంత చిన్న వయస్సులు మావి. మా యిద్దరిలోకీ కాస్త నయం నేను. అయినా పసి హృదయాలకి కసి యెక్కువ.

మా బడికి వెనుక భాగంలో వో చెడుగుడు మైదానం వుంది అందులో ఆ రోజు మేమిద్దరం కుస్తీ పట్టవలసిందిగా మా ముఠా వారు యేకగ్రీవంగా తీర్మానించారు. సమయం—బడి వదలగానే. అప్పటికే ముఠాలో విభజన యేర్పడింది. ఒక ముఠా నా పక్షం మరొకటి రవణ పక్షం. ఆ వేళ నాకేం తోచలేదు. ఇంటి నుండి బడికి వెళ్లాను కాని, క్లాసులో మాత్రం కూర్చో లేక పోయాను. రవణని నన్ను బంధించిన ప్రేమ పాశాలు నూలు పాశాలు కావు స్వర్ణపాశాలు. వాటిని కూడ తెగ తెంపులు చేయ సాహసించింది సంఘం.

ఆ రోజు రవణ స్థితీ అంతలోనే వుంది. ఒకవైపు ముఠా ప్రోద్బలం మరొకవైపు ప్రాణమిత్రునిపై ప్రేమ అతని అమాయకపు హృదయాన్ని ఆరాటపరుస్తున్నాయి.

బడిలో యింటిగంట మ్రోగింది. క్లాసులోంచి పిల్లలు కట్టతెగిన యేరులా పరుగు తీస్తున్నారు మైదానంలోకి.

అయిదు నిమిషాల్లో అనుకున్నకంటే యెక్కువమంది ప్రేక్షకులు హాజరయ్యారు. మైదానానికి నా పార్టీవారు కుడి ప్రక్కన మా రవణపార్టీవారు ఎడమ ప్రక్కన నిలువబడ్డారు. యుద్ధసన్నాహాలు పూర్తిఅయ్యేసరికి పదకొండయింది. ప్రచండ మార్తాండుడు మా వీపులని మాడ్చేస్తున్నాడు. బడివదిలి అప్పటికి అరగంట యిందేమో ఆ పరిసరాల్లో వొక్క అధ్యాపక పురుగైనా లేదు. ప్రేక్షకులు తమ-ఉత్సాహాన్ని వెలిబుచ్చుతూ యీలలు, కేకలు వెయ్యటం ప్రారంభించారు.

పదకొండున్నరయింది. ఆ వుత్తేజపూరిత నినాదాలలో రవణ నేనూ చేతులు చేతులు కలుపుకున్నాం.

ఎండలో తళతళ మెరిసే యిసుకలో మైమరచి పిల్లి మొగ్గలు వేస్తున్నాం. ఆ క్రోధావేశంలో, ఆ పట్టుదలలో, ఆ విజయ కాంక్షలో మాకు దెబ్బలే తగిలేయో, ముణుకుచిప్పలే విరిగేయో, వీపులే మాడినాయో యేమీ తెలియలేదు.

రవణమీద నేను నామీద రవణ సవారీలు చేసుకున్నాం. రవణమీద నేనున్నప్పుడు మాముఠావాళ్లు నామీద రవణఎక్కినప్పుడు రవణ ముఠావాళ్లు గోలచేస్తూనే వున్నారు. మాకవేమీ వినబడటంలేదు. మా పట్టుదలలు మావే.

చివరకి నా మెడ రవణకి రవణ కాళ్లు నాకు దొరికేయి. వొక్కసారి నా బలమంతా వుపయోగించి రవణ కాళ్ళని ముందుకు లాగేశాను. దాంతో రవణ వెనక్కి వెల్లకిలల పడిపోయాడు. మెడ పట్టు వదిలేశాడు. దాంతో వాడిమీదెక్కి బలంగా కూర్చున్నాను. పాపం రవణ నిస్సహాయుడయ్యాడు. మళ్లా నన్నెట్టేంత బలం లేకపోయింది. రవణ 'దీన్' అయిపోయాడు. విజయం నాది! కనుక తీర్మానం ప్రకారం ముందు రవణ నాతో మాట్లాడాలి.

పాపం రవణకి పట్టరాని దుఃఖం వచ్చింది. ప్రయత్నంమీద చాలాసేపు అణచుకున్నాడు. కాని యింక అతని వశం కాలేదు. బాగా దెబ్బలు తగిలాయి, యిసుకలో దొర్లడం మూలంగా వొళ్లంతా తలంతా యిసకే. వేసవికాలపు వేడియిసుక వొళ్లంతా మాడ్చింది. ఇవన్నీ కాక రవణకి తీరని అపజయం కలిగింది. రవణ ముఠావాళ్లు మొహాలు వేలేశారు. మా ముఠా ఆనందం చెప్పతరం కాదు. మా ముఠావారు రవణని వేళాకోళం చెయ్యడం ప్రారంభించారు. రవణకి పట్టరానికోపం వచ్చింది. లేచి యిసుక దులుపుకుని, కళ్లల్లో పడుతూన్న నెంట్రుకలను వెనక్కి తీసుకుంటూ నావైపు ఒక్కసారి క్రూరంగా చూసి పరుగెత్తుకుంటూ యింటికి వెళ్లిపోయాడు.

రవణిల్లు మాయిల్లు కలిసేవున్నాయి.

(48-వ పేజీ చూడండి)

కంగా చిత్రించబడింది. కరుణరసాత్మక మైన ఈచిత్రం మన నిర్మాతలకుఒక తెన్ను చూపుతోంది.

ఈ చిత్రంలో ఇంకొక ముఖ్యమైన అంశమేమిటంటే మొదటినుంచి తుదివరకూ ప్రతి దృశ్యంలో కనపడే నాయకుడు అంతో విమో పాత్రను ధరించి కవాడు సినిమాల వృత్తికి సంబంధించని వాడు. ఒక కార్మికుని తెచ్చి దర్శకుడు అంతో విమో పాత్ర నిచ్చాడు. అయితే ఏ నటునికంటే తీసిపోని ప్రతిభ నతను ప్రదర్శించాడు. ఇంగ్లీకొ మనలను ముఖ్య పాత్రలుగా తెచ్చి చిత్రానికే కృతకం శీకంపోసిన దర్శకుని ప్రతిభ అసమానం!

# మద్రాసు డైరీ

(౮-వ పేజీ తరువాయి)

క పడుపువృత్తికి అన్ని ప్రాంతాలకు, సమాన మైన అవకాశాలు కల్పించవచ్చును. అనేకు మందికి వృత్తి కల్పించవచ్చును. రాయక సీమలో ఖనిజసంపదవృద్ధికి, పరిశ్రమల అభివృద్ధికి అ పా ... కాశా లున్నాయి. అయితే ఆ ప్రాంతానికి ... నిగా విద్యుచ్ఛక్తి అవసరమౌతుంది.

ఇదంతా ఇప్పుడు సాధ్యపడేది కాదం టారు. నిజమే. కాని ఈముఖ్యాంశాల్ని దృష్టిలో పెట్టుకునే తాత్కాలిక కార్య క్రమాలనైనా నిర్ణయించాలి. ★

# మరపురాని రవణ

(౫-వ పేజీ తరువాయి)

వాళ్ళింట్లో శ్వాస మాయింట్లోకి మాయింట్లో శ్వాస వాళ్ళింట్లోకి వినిపిస్తూనేవుంటాయి. నాకూ దెబ్బలు తగిలాయి, వొళ్లంతా మండి పోతూంది. తలనిండా యిసుకమయం. నేనుపొందిన విజయానందములో హీటి నన్నింటినీ మరచిపోయాను. నా పట్టుదలే నెగ్గింది. కాని హృదయంమాత్రం క్షణ క్షణం బరువెక్కిపోతూంది. రవణని తలు చుకుని నాలో నేనే కుల్లి కుమిలిపోతున్నాను. ఇదే కాకుండా యీ అవతారంలో యింటికి వెళ్లితే బ్రతకనిస్తారా నాన్న గారన్న భయం అడుగడుక్కి నా హృద యాన్ని కలికి చేస్తూంది.

అదృష్టవశాత్తు నేనింటికి వెళ్ళేసరికి మానాన్న గారింట్లో లేరు. ఎక్కడికో వెళ్లారు పనిమీద. అమ్మవుంది. నేను గది పలో అడుగు పెట్టే పెట్టడంతో ఏ మా అమ్మ," అదేమి ఖర్మరా!...ఏమిటిదంతా? ఒళ్ళంతా యీ యిసకేమిటి? యీ దెబ్బ లేమిటి? అసలేం జరిగిందో చెప్పరా! ఎవరితోనైనా పోట్లాడావా? ఎవరైనా నిన్ను కొట్టేరా? ఏం జరిగిందో చెప్పరా! అలా బెల్లం కొట్టిన రాయిలా కూర్చు టావేం? మీనాన్న చూస్తే యింకేమై వుందా?" అంటూ నుక్క తిప్పకుం యేకరవు పెట్టింది. నేను మాత్రం ప్రశ్నే వొక్కమాటకి సమాధానం చెప్ప లేదు. ... అమ్మ అప్పటికప్పుడు కుంకుడు కాయ కొట్టి తలంటనీళ్ళు పోసింది. దెబ్బలకిమం రాసింది. వేడి వేడి అన్నం పెట్టింది. కా జరిగిన సంగతిమాత్రం నేను చెప్ప లేదు.

వారం రోజులు గడిచినాయి. రోజు రవణ నేను బడికి వెళ్తూనే వున్నాం. వొ బెంచిమీదనే కూర్చుంటున్నాం, కా మాటలు లేవు. వాళ్లనుతా మామూతా మ యేకమైంది. ముందు మాట్లాడవలసిం రవణ. కాని మాట్లాడ లేదు. నేను మాత్ర యెందుకు మాట్లాడా...?

రవణది పక్వంకాని పసిహృదయం. ఇ కోపంవస్తుంది. కోపం నిలపెట్టుకోవ నికి ప్రయత్నం చేస్తాడు. కాని నిలబె లేడు.

అది ... మేం మాట్లాడ మానేసి. ... పుస్తకం ... లాంటి ముందర ... చదువుతున్నా ఇంతలో "వొరేయి లక్ష్మణా!" అని తలుపుదగ్గర యెవరో పిలిచిన ట్లనిపించిం రవణ గొంతుకేమోనని అనుమానం అయినా మొద్దానుకి వెళ్లి వీధితలుపు ... చాను. నేననుకున్నట్టు అక్కడ ... నిజ ... వచ్చింది మా రవణే! నా ఆనం చెప్పతరంకాదు. కళ్లల్లో నీళ్లు తిరిగేయి "ఏం ... యెందుకొచ్చావ్?" అన్నా గద్గదస్వరంతో కాస్త బెట్టుభినయిస్తూ.


"ఒరేయి...నీతో మాట్లడకుండా వొ క్షణం వుండలేన్రా! అసలు సంగతి అర్థమైంది. ఆ చేసిందంతా ఆ విధవ చెప్పుడుమాటలువిని ముందు వెనకలు ఆ చన లేకుండా నీతో విరోధం ... కున్నాను. నా తప్పు క్షమించు. ఈ ... నుంచి మళ్ళీ మనిద్దరం స్నేహితుల ... అన్నాడు ... దుఃఖంతో.

ఆ మాటలకి నా వొళ్ళు పులకరించి రవణని బిగువుగా కౌగలించుకున్నాను.

ఆ పసి తనపు బుద్ధులు, ఆ చేష్ట వొక్కసారి తల్చుకొచ్చి నవ్వేను ... అది మా అవివేకం తెలుస్తుంది. ... కారణం చెప్పాను. మళ్లా మా జీవి ... మునుపటికి మల్లేనే గడిచిపోతూంది.


# ఫోనిక్సు పంకాలు

A. C. & D. C.




తమిళనాడు, కేరళ, మైసూరు, ఆంధ్రదేశం (... జిల్లావరకు) లకు సోల్ ఏజంట్లు

ఆర్. ఎం. ఎస్. అండ్ కో లిమిటెడ్

16 ...  —  మద్రాసు 1.

... కావలెను.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St ...